# అనంగ శేఖరా
# దయచేసి క్షమించ్యా

దేవుడు ఆఫీసులోని తనగదిలోకి వచ్చి ఫాన్ వేసుకుని కూర్చున్నాడు. రెండు నిముషాలాగి, ఒక సిగిరెట్ వెలిగించి ఇనుప బీరువా తెరిచి ఒక ఫైలు తీసుకున్నాడు అప్రయత్నంగా ఆయనచెయ్యి ఫైలు తెరిచి, రెండు కాగితాలు తీసింది. ఆయన చూపులు ఆ కాగితంమీద నిలిచి పోయినయి. పెన్సిల్‌తో తలని రుద్దుతుంటూ ఆలోచించసాగాడు.

ఆ కాగితాలు కృష్ణమూర్తి సుమిత్రల జీవితాలు. సహజంగా అతను మంచివాడు. దేవుడంటే భక్తి గౌరవం వున్నవాడు. సుమిత్ర అతనికి తగినభార్య అనటంలో సందేహంలేదు. అయితే కొన్నాళ్ళుగా వారికి దేవుడంటే విశ్వాసం సన్నగిల్లింది. అంటే పూర్తిగా నాస్తికుడైనాడని కాదు; అది ఒకవిధమైన నిర్లక్ష్యం ఏమితోచని స్థితిలో కలిగిన విరాగు "దేవుడే వుంటే ఎందుకు ఉద్ధరించడు!" అన్న ప్రశ్న సుమిత్ర హృదయంలో మొలకెత్తింది. ఈ సందర్భంలో అదృష్టం దురదృష్టం రెండూ భ్రమలేనని మరిచిపోయింది. వారు దేవతను కోరుకుని విరక్తిలోనే చూడటానికి ప్రయత్నించారు. అందుకు కారణం లేకపోలేదు. ఆ వాతావరణం అలాంటిది.

కాని ఆ కాస్త నిర్లక్ష్యాన్ని భరించలేకపోయాడు దేవుడు. ఆయనకున్న భక్తులే కొద్దిమంది. ఆ కొద్దిమందినీ వదులుకుంటే తన గతేం కాను? అదీ దేవుడి భయం దేవుడు ఆలోచిస్తున్నాడు. దీనికి తన తప్పేముంది? తను కావాలని చేశాడా? తనుమాత్రం వారి సుఖాన్ని కోరటంలేదా? తన ప్రేమ అసంగమే కావచ్చు ఏమిటో ఈ పిచ్చి మానవులు–తమ దురదృష్టానికి తన నంటారు. వారి పిచ్చి అలా వుంటే తనేం చేయగలడు? కాలం కలిసివస్తే ఓ చెయ్యి అందిద్దామనే చూస్తున్నాడా?

దేవుడు ఆ కాగితాల వంక చూశాడు. మెల్లగా పేపర్ వెయిట్ తీసి వాటిమీద పెట్టాడు. ఆలోచిస్తున్నాడు.

సరిగా ఈ సమయానికి కృష్ణమూర్తి ఒక్కడూ ఇంట్లో భార్యని కేరమ్స్ ఆడుతున్నాడు. అసలు పార్టనర్ దొరకటం లేదు. ఇద్దరి ఆటలు ఒకటే


ఆడుతున్నాడు. అయితే నిష్పక్షపాతం గానే ఆడుతున్నాడు. అన్యాయం చేయటం లేదు. అలా ఎంతసేపు ఆడాడో అతనికే తెలియదు. రాత్రికన్య నిశ్శబ్దంగా అతని వెనక చేరి తన నల్లటిచీర కొంగుని బోర్డుమీద కప్పాక, తల ఎత్తి, చుట్టూ చూసి 'చీకటి పడిందే!' అనుకుని దీపం వేశాడు. తెల్లని వెలుగు చూసి జీవితం లాంటి కేరమ్‌బోర్డు నవ్వింది. అతను కూర్చుని స్ట్రయికర్‌తో కొట్టాడు. కాయిన్స్ చెదిరిపోయాయి.

కృష్ణమూర్తి ఎక్కువసేపు అలా కూర్చోలేకపోయాడు. అతని మనస్సు అంధకారంలో, నిశ్శబ్దంలో చాలసేపు కొట్టుకుంది. అతని కళ్ళు చెమ్మగిలినయి. అతని చేతిలోంచి జీవనస్మృతి మంచు బిందువులా జారిపోయింది.

మెల్లగా లోపలికి వెళ్ళి "సుమీ!" అని పిలిచాడు.

శూన్యం జవాబిచ్చింది.

నిజానికి ఈ పిలుపు సుమిత్ర విన్నది. ఈ అంధకారపు దేవాలయంలో, ఎన్నో గంటలనుంచీ రోజులనుంచీ, యుగాల నుంచీ ఇలాగే, యావజ్జీవ కారాగార వాసం లాంటి ఒంటరితనంతో కూర్చుని వున్నది. ఆ పిలుపు కలలోలా విని పించింది. ఎంతోసేపటినుంచీ ఆ పిలుపు కోసరమే ఎదురుచూసింది. కాని తీరా విన్నాక జవాబివ్వలేకపోయింది. నోరు మెదపలేకపోయింది. అతుకులు వేసి కట్టుకున్న జీవితంతో, ఎంత భయంకర మైన నిశ్శబ్దపు ఆరాధన ఇది! చదువుదా మని తెరిచిన 'భగవద్గీత' తెరిచినట్లే వుంది. ఆలాపనగా యజ్ఞార్థాత్కర్మణో న్యత్ర—' అని అనుకుంటూనే వున్నది. కాని ఆ శ్లోకం దాటిపోనేలేదు. చాలసేపు ఏదో బాధతో విలవిల్లాడిపోయింది మనస్సు. క్రమంగా స్మృతుల్లా చీకట్లు ముసురుకుని వచ్చాయి. ఎన్నో ఆశించిన తనకు లభించిన దేమిటి? జీవితానికి మూల ప్రకృతి ఆశ కావచ్చు. కాని లభించినది కలతనిద్రలాంటిది. ఇదో క్షుద్రజాగృతి. ఇంకా పూర్తిగా కన్నైనా విప్పని ప్రాణి మీద ఏమిటో అంత మమకారం ఏమిటో ఆ బంధం? మూడు నెలలు నిండలేదు ఇంకా. మూడునెలలే కాబోలు వాడి ఆయుర్దాయం. ఇంకా కడుపులో రూపం దిద్దుకొని వాడిరూపం ఊహ లలో దిద్దుకుంది. యుగాలనుంచి అందుకే తన నిరీక్షణ. తన చుట్టూ ఎప్పుడూ పువ్వుల్లా నవ్వే పాప లుండేవాడు. ఇంకా కొన్నాళ్ళలో తనకు అలాంటి అదృష్టం పడుతుందని. దైవత్వం తరువాత స్థాన మైన మాతృత్వం తనని వరించబోతున్న దని తెలిసినప్పుడు ఎంత ఆనందం? ఊహ కందనేలేదు. ఆయుర్దాయంలేని ఆ పాప కనీసం ఆడువేం పేర్లు మారాడు. సుమిత్ర ఆత్మలో వెలిగాడు. చివరకు ఊహల్ని కదిపి నీళ్ళు పారబోసినట్లు కలల్ని పారబోసి, కలల్లోంచి ఎలా




మిణుగురు పురుగు వెలుగు. ఆమెది అశాంతి జీవితం.

ఆమెకు శాంతి నిచ్చే శక్తి లేదు. ఏం చేయగలడు తన సుమిత్రకోసరం?

* * *

ఎటూ తోచక డాక్టర్ సుశీలాదేవిని పోయి సలహా అడిగాడు.

"ఇదీ పరిస్థితి డాక్టర్. ఎంతచెప్పినా సుమిత్ర ఆ విషయాన్ని మరిచిపోలే కుండా వుంది," అన్నాడు దిగులుగా.

డాక్టరు సుశీల నిట్టూర్చింది.

"మరీ అంతలా దిగులుపడిపో కూడదు కృష్ణమూర్తిగారూ! ఆమె ఆరోగ్యం అసలే బాగులేదు.''

"నే నెంతో చెప్పాను. నా మాట వింటేనా! ఆమె బాధ చూడలేకుండా వున్నాను."

సుశీల కాసేపు ఆలోచించింది.

"మీవా ళ్ళెవరూ లేరా?"

"లేరు."

''ఆమెవైపు వాళ్ళు?''

''ఉన్నారు. కాని వారి పరిస్థితులు వారివి. వచ్చి ఇక్కడ ఎక్కువకాలం వుండే అవకాశం లేదు.''

"పోనీ మీరే వెళ్ళితే?"

కృష్ణమూర్తి తల తిప్పాడు.

"ప్రయోజనం వుండదు.''

''పోనీ అలా కొన్నాళ్ళు తిరిగిరండి. ఏమైనా ఆమె ఇక్కడ వుండటం మంచిదికాదు. ఈ గది నాలుగు గోడల మధ్య స్మృతులు ఆమెకు ఊపిరి సలుప నివ్వవు."

కృష్ణమూర్తి నిట్టూర్చి ''సరే ప్రయత్నిస్తాను." అన్నాడు.

"ధైర్యంగా వుండమని నేను చెప్పానని చెప్పండి. సాయంకాలం నేను వస్తాను," అంది సుశీల.

కృష్ణమూర్తి సుశీలా మరీ మరీ చెప్పినమీదట సుమిత్ర రావటానికి ఒప్పుకుంది.

* * *

కృష్ణమూర్తి, సుమిత్రను తీసికువెళ్ళటం మంచిదే అయింది. దేవుని సన్నిధిలో, ప్రకృతి విశ్వరూపదర్శనంలో సుమిత్ర కొంత శాంతిని పొందగలిగింది. అయినా ఆమె హృదయంలో ఓ మూలనుంచి సన్నని ఏడుపు వినపడుతూనే వున్నది. ఆ అనుభవం యొక్క ఛాయలు ఆమె నింకా వెంటాడుతూనే వున్నాయి.

దూరంగా వంపులు తిరిగి, ఆకాశాన్ని చుంబిస్తున్నయి కొండలు. చుట్టూ రకరకాల పూలమొక్కలు. ఆకుల పరిష్వంగంలో పూలు నవ్వుతున్నయి. ఈ పూలన్నీ తెల్లవారితే 'ఆయన' మెడలో వాలి పరవశిస్తయి. ఆ జీవితాల కదే మోక్షము. వాటికున్న విలువ మానవుల కేది?

"చాలా బాగుంది కదండీ," అంది సుమిత్ర ఆనందంగా.

ఇన్నాళ్ళకి సుమిత్ర ముఖంలో వెలుగు వచ్చింది.

'అంతే చాలు' ననుకున్నాడు కృష్ణమూర్తి.

"పోనీ ఇక్కడుండిపోదామేమిటి?" అన్నాడు నవ్వుతూ.

"ఆ అదృష్టం మన కేది? తెల్లారితే ఎన్నిసమస్యలు."

"అదే జీవితం. సమస్యలు లేక పోవటానికి మనం దేవతలం కాము. వట్టి మానవులం. ఈతగాడు నీళ్ళను పక్కకి నెట్టి ముందుకు పోయినట్లు మనము మనసమస్యలను ఛేదించుకుని పోవాలి."

సుమిత్ర మాట్లాడలేదు.

దూరంగా ఆకాశంలో పశ్చిమ దిక్కుని నీలివిస్తరణ కెంపువర్ణానికి తిరిగింది. సుమిత్ర ఏదో ఆలోచిస్తున్నది.

సన్నని ఏడుపు విని ఈ లోకంలోకి వచ్చింది. ఒకమూదేళ్ళ అబ్బాయి వేలితో ఎటో చూపిస్తూ వస్తున్నాడు.

"అ...మ్మ!"

ఆ అబ్బాయి ముఖం నీళ్ళలో తడిసిన పువ్వులా వుంది.

సుమిత్ర ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. కన్నీరు తుడిచింది.


"ఎవరు బాబు మీఅమ్మ?" అంది.

"అమ్మ! అఁ...అఁ! అఁ! అన్నాడు ఏడుస్తూ.

"ఎక్కడుంది?"

జవాబులేదు. సుమిత్ర ముఖంలోకి తేరి చూడసాగాడు.

సుమిత్ర చుట్టూ చూసింది. దరిదాపుల్లో ఎవరూ కనబడలేదు.




"ఎవరి పిల్లవాడో మారుపడ్డాడు." అన్నాడు కృష్ణమూర్తి.

"ఎలా పాపం?"

సుమిత్ర పెట్టిన అరటిపండు తినటంలో పడిపోయాడు వాడు. కాని మధ్యమధ్య సన్నగా 'అ—మ్మా' అని దీర్ఘం తీస్తూ, మళ్ళీ తినటంలో నిమగ్నమయ్యాడు. వాడి అమాయక ముఖంనిండా కన్నీళ్ళు పులుముకున్నాయి. వాడి రూపం వాడి స్పర్శా అంతా కరుణను పుట్టిస్తున్నాయి.

ఏతల్లి కన్నబిడ్డ!

సుమిత్రకి ఆరాటం ఎక్కువైంది!

"ఏమండీ! పోనీ మనం తీసుకుపోతే—"

కృష్ణమూర్తి జాలిగా భార్యవంక చూశాడు.

"ఎవరిపిల్లవాడో తప్పిపోతే మనం పెంచుకుందా మంటావా? ఎంతతప్పు!"

"ఏం తప్పు? మనకు దొరికాడు."

"దొరకటానికి వాడు ఏదైనావస్తువా? ఆ తరువాత ఆ తల్లిబాధను నువ్వు తీర్చ గలవా? నీ ఆనందంలో అది తెలీక పోవచ్చు. అజ్ఞానంలో ఆవిర్భవించిన ఆనందం నీది. ఈ క్షణంలో వీడితో ఎంత ఆనందాన్నీ, భవిష్యత్తునూ చూశావో అంత భవిష్యత్తును వాడితల్లి చూసివుంటుంది. ఆమె కన్నకొడుకు వాడు. దూరం చేసే హక్కు లేదు నీకు. సుమిత్ర కన్నీరు తుడుచుకుంది.

"నిజమే! స్త్రీనై, బాధ పడుతూ, తోటి స్త్రీలో అదే బాధను ఊహించలేక పోయాను." అంది వాడిని హృదయానికి హత్తుకుని

కృష్ణమూర్తి లేచి వెళ్ళి నాలుగు వైపులా చూసి వచ్చాడు.

"ఎవరూ లేరు సుమిత్రా!" అన్నాడు.

''ఎలామరి? ఏం చేద్దాం?''

"రా, పోదాం, పోలీసుస్టేషన్‌లో అడుగుదాం.''

సుమిత్ర అయిష్టంగానే లేచింది. రెండడుగులు వేశారోలేదో ఒక గుంపు ఎదురైంది.

"ఆఁ! ఇక్కడున్నావా? అబ్బబ్బ, ఏం బాధ పెట్టేస్తున్నావురా!" అంటూ వచ్చాడు ఒకాయన.

"ఎవరు మీరు?"

"ఈ అబ్బాయి మా అబ్బాయేనండి తప్పిపోయాడు."

"అలాగా! మే మింకా ఇప్పటిదాకా చూసి పోలీసు స్టేషన్‌లో చెబుదామని బయలుదేరాం. అయినా కన్నబిడ్డల్ని అలా వదిలేయట మేమిటండీ? కాస్త జాగ్రత్తగా చూసుకోవద్దూ?" అన్నాడు కృష్ణమూర్తి.

"ప్రొద్దున లేచి ఎవరిముఖం చూశానో, అన్నీ చీవాట్లే. ఏం చేస్తాం?''

''అబ్బే. అందు కనలేదండి. నిజానికి ఇక్కడున్నాం కనుక సరిపోయింది. లేక పోతే చూడండి, ఎంత పెద్ద లోయలో! ఏ కాలన్నా జారితే!''

"నిజమే బాబు, నిజమే. మీ రన్నది నిజమే. నేను కనుక, కన్నబిడ్డ కాక పోయినా ఇంత బాధపడుతున్నాను. ఇంకో డయితే వీడు పెట్టే యమయాత నలకి వదిలి చక్కాపోను." భార్యా భర్తలు ముఖాలు చూసుకున్నారు.

"వీడు మీ స్వంతఅబ్బాయి కాదా?"

''కాదు. నాకు మొన్ననే దొరికాడు."

"దొరికాడా!"

"అదేలేండి, మొన్ననే వీళ్ళ అమ్మా నాన్నా యాక్సిడెంట్‌లో చనిపోయారు. అప్పటినుంచీ నాదగ్గరే వుంటున్నాడు."

"అరే!'

"అసలే నాకు పిల్ల లెక్కువ. లెక్క పెట్టాలంటే చేతివ్రేళ్ళు చాలవు. చేసేది బ్రతుకలేక బడిపంతు ఉద్యోగం అయినా జాలి అనేది ఒకటి ఏడిసిందిగా మనలో. అందుకు దగ్గరకు తీసి సాకు తుంటే వీడి మూలంగా ఎన్ని మాటలు, ఎన్ని మాటలు? అయినా మిమ్మల్నని ఏం లాభం? ప్రపంచం అంటారు—నాది లోపం, వాళ్ళది నోరు. సరేలెండి, మీతో నా కెందుకు? మీ రెవరో నే నెవరో? రారా, పోదాం."

''బాబుగారు! ఒక్కమాట." అంది సుమిత్ర.

''ఏమ్మా. నే నేమైనా అనవలసిన మాట లున్నయ్యా?''


"లేదు బాబుగారు!"

"మరి?"

"మీ పన్నెండు మందిలో నన్నూ ఒక అమ్మాయి అనుకోండి. నాకు పుత్ర భిక్ష పెట్టండి. ఈ అబ్బాయిని నా కిచ్చే యండి," అంది ఏడుస్తూ.

''సుమిత్రా!''అన్నాడు కృష్ణమూర్తి.

"చెప్పండి బాబుగారు! నిజానికి వీడికి




మీ రెంతో నేనూ అంతే. మేము పిల్లలు లేక తీర్ధయాత్రలు చేస్తున్నాము. ఈ కూతురి ప్రార్ధన మన్నించండి. నా గుండెల్లో మంట నార్పండి," అంది ఆవేశంతో. ఆయన అయోమయంగా కృష్ణమూర్తివంక చూశాడు. కృష్ణమూర్తి సుమిత్రను చూస్తున్నాడు. అతని కళ్ళకి సుమిత్ర పూర్వరూపం కనపడింది. వెంటనే కళ్ళు మూసుకున్నాడు.

"మీ కభ్యంతరం లేకపోతే మేం పెంచుకుంటాం," అన్నాడు ఆకాశంలోని శూన్యాన్ని చూస్తూ.

''అవును బాబుగారు! అనకూడదు కాని మీ దగ్గరకన్నా మా దగ్గర ఎక్కువ సుఖపడతాడు. పైగా వాడికి తల్లి అక్కర్లే దేమో కాని, నాకు కొడుకు కావాలి," అంది జాలిగా.

"ఏం బాబు !" అన్నాడు అయోమయంగా కృష్ణమూర్తివంక చూస్తూ.

"అవును," అన్నాడు కృష్ణమూర్తి

''సరేనమ్మా! కాని నే నింకా నమ్మలేకపోతున్నాను. నాకు వీడిని చూస్తే జాలి. ఏం చేసేది?"

రెండోపెళ్ళి బుద్ధితక్కువై చేసుకున్నాను. ఇప్పటికి పన్నెండుమంది. వాళ్ళనే పోషించలేక చస్తున్నాను. వీడి నెక్కడ తెచ్చేవని గొడవ. వీడిని పెంచలేక గాలికి వదలలేక బాధపడుతున్నాను. వీడి అదృష్టంలాగుంది, మీచేతుల్లో పడ్డాడు. 'అమ్మ అమ్మ' అని ఏడ్చావు కదురా! అదిగో అమ్మ — పో —'' అన్నాడు సుమిత్రను చూపించి.

* * *

సుమిత్రకు జీవితంలో క్రొత్తదనం చిగురించింది. కొద్ది కాలంలోనే ఈతల్లి కొడుకుల అనుబంధం దృఢంగా పెనవేసుకుపోయింది. కన్నకొడుకుకన్నా ఎక్కువైనాడు. ఇద్దరికీ కావలసింది దొరి

కింది. సుమిత్ర తన ఆనందాన్ని వాడి జీవితంలోనూ, వాడు తన ఆనందాన్ని సుమిత్ర జీవితంలోనూ తోడుకున్నాడు.

సుమిత్రకు దేవుడిలో విశ్వాసం ఏక్కువైంది. "ఎంత కరుణామయుడు!" అనుకున్నది. వాడు ఈ కొద్దిసేపట్లోనే ఎంత ప్రేమా ఆప్యాయితలను పొందాడంటే—తల్లి వీపుమీద ఉప్పు ఎక్కి తిరిగాడు. తల్లిగుండెల్లో తల దాచుకున్నాడు. 'అమ్మా!' అని పిలిచి ఆ పిలిపులోని మాధుర్యాన్ని అనుభవించాడు.

"ఏమండి!" అంటూ బాబు నెత్తుకుని వచ్చింది సుమిత్ర.

"ఏం ?" అన్నాడు పేపర్లోంచి తల తీస్తూ, కృష్ణమూర్తి.

సుమిత్ర కృష్ణమూర్తి ముందుకుర్చీలో కూర్చుంది, బాబుని ఒళ్ళో పెట్టుకుని.

కృష్ణమూర్తికి భార్యను చూసి నవ్వు వచ్చింది.

"ఏం నవ్వుతారులేండి ! సరేకాని బాబుకి ఏంపేరు పెడదాం ?"

"నీయిష్టం."

"నాయిష్టం కాదు చెప్పండి."

"ఏదోఒకటి పెడదాంలే."

"ఏదోటికాదు. మంచిచక్కటిపేరు."

"చక్కదనం పేరులో లేదు. పిలుపులో వుంది."

"కాని చెప్పండి."

కృష్ణమూర్తి కాసేపు ఆలోచించి, "వసంతకుమార్," అన్నాడు.

"ఛీ ఆడపిల్లపేరు."

"లేపోతే గోపాలం," అన్నాడు.

సుమిత్ర నవ్వింది.

"పోనీ శివశంకర్."

సుమిత్ర ముఖం చిట్లించింది.

"ఇక నేను చెప్పను. నువ్వే చెప్పు."

సుమిత్ర ఆలోచించసాగింది.

"నా పేరు శాంతికుమార్—" బాబు అందుకున్నాడు.

"శాంతికుమార్ !"

ఎంత అందమైన పేరు.

"చాల బాగుందికదండీ," అంది సంతోషంతో, బాబు బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపిస్తూ.

* * *

"ఇంకా ఎన్నాళ్ళండి ఈ వూళ్ళో?" అంది బయలుదేరబోతూ.

"సాయంకాలమో, రేపో పోదాం," అన్నాడు కృష్ణమూర్తి.

ఇద్దరూ నడిచి బాటప్రక్కన కూర్చున్నారు.

"అమ్మా, ఆ పూలు కోసుకుంటా."


"కోసుకో" అంది సుమిత్ర.

బాబుపరుగెత్తుకుంటూవెళ్ళిపోయాడు

"బాబు కలిసిపోయాడు కదండీ" అంది సుమిత్ర. దూరంనుంచి పిచ్చిమొక్కలు పూసిన పూలు కోస్తున్న బాబుని చూస్తూ.

"కలిసిపోవటంలో ఆశ్చర్యం లేదు. కాని సుమిత్రా, దూరం ఆలోచించు."

మా పుట్టింటి గురించి అంత మాటన్నా కూడా, నాకు, మహాసాధ్విని కాబట్టి ఏమాత్రం కోపం రాలేదు- ఇలా తేలిగ్గా నవ్వేసి, పోన్లెండి- మా తాహతు అంతే- ఇప్పుడు మీరు దెప్పి లాభమేవిటో అంటూ పులుసు రాచ్చిప్ప ఎత్తి ఆయన నెత్తిన బోర్లించాను



"ఏమిటి ?"

"ఇవ్వాళ సరే. రేపు మనకి పిల్లలు పుడితే ఈ ప్రేమాదరణలు వీడిమీద చూపగలవా ? లేకపోతే బాబు బాధ పడతాడు."

సుమిత్ర భర్త కళ్ళలోకి చూసింది.

"మీరు ?" అంది.

"నా సంగతి వేరు."

"ఎందుకని ?"

"నాది తండ్రి ప్రేమ. నా ప్రేమ ఎక్కువగా బాధ్యతతో కూడుకున్నది; నీ ప్రేమ ఎక్కువగా ఆదరణతో కూడుకున్నది."

సుమిత్ర తల ఊపి "చూపగలను" అంది.

కృష్ణమూర్తి తృప్తిగా నిట్టూర్చి "సరే" అన్నాడు.

"పోదాం, బాబును తీసుకువస్తాను."

కాని బాబు అందలేదు. తల్లిని చూసి పరుగెత్తాడు. సుమిత్ర వెంటబడింది.

కృష్ణమూర్తి నవ్వుతూ తల్లికొడుకుల ఆట చూస్తున్నాడు.

"బాబు! రా," అంటూ సుమిత్ర పిలుస్తోంది

బాబు కోసిన పిచ్చిపూలు తల్లిమీదకు విసురుతూ వెనక్కి అడుగులు వేస్తున్నాడు.

ఉన్నట్లుండి సుమిత్ర 'బాబు!' అంటూ పెద్దగా కేక పెట్టింది!

ట్రాన్సిస్టర్ ట్యూను చేస్తున్న కృష్ణమూర్తి పరుగెత్తాడు.

"ఏమైంది సుమిత్రా? బాబు యేడి?"

సుమిత్ర నోటమాటరాలేదు. బావురుమంది. ద్వేషం లాంటి లోయలో ఎక్కడో సుమిత్ర పిలుపు కందనిచోట పడిపోయాడు బాబు. మానావమానాలకు,

న్యాయాన్యాయాలకు అతీతమైన మరో లోకంలోకి వెళ్ళిపోయాడు. ఉన్నట్లుండి ఈ అనంత ఆకాశంలోనుంచి ఇతరుల కెవరికీ అర్ధంకాని పిలుపు బాబుకి విని పించి వుంటుంది. ఈ తల్లిప్రేమకన్నా అతీతమైనదాన్ని దేన్ని సాధించాలనో బాబు వెళ్ళిపోయాడు.

యుగయులుగా మానవుల జీవితాల ప్రక్కగా అడుగులో అడుగు వేసుకుంటూ మృత్యువు వస్తున్నది. సమయం చూసి మింగేస్తుంది. ఇంతత్వరలో మృత్యువుకి దొరికిపోతా డని ఎవరూ అనుకోలేదు. వాడి చుట్టూ సుమిత్ర కట్టిన మేడలు కూలిపోయినయి. క్రిందటి జన్మలో అసంపూర్ణమైన తన జీవితాన్ని సంపూర్ణం చేసికొని దైవత్వంలో కలిసిపోయాడు.

జాలిగా కళ్ళు మూస్తున్న పగటిలో కలిసిపోయాడు. తన ఆఖరి కిరణాల శ్వాశతో బ్రతకాలని వృధా ప్రయత్నం చేస్తోంది పగలు. కాని దానికి చిరంజీవత్వం లేదు. ఆఖరి శ్వాస విడిచి పడిపోయింది.

"సుమిత్రా, సుమిత్రా!'' అంటూ గాభరాగా పిలిచాడు కృష్ణమూర్తి

సుమిత్రకి మాట రాలేదు. చైతన్య రహితంగా కృష్ణమూర్తి భుజాలపై పడిపోయింది.

ఈ మృత్యు సౌందర్యం ఎంత భయంకరమైంది!

అతనికి మళ్ళీ సుమిత్ర ఏమైందోనని భయమైంది.

"సుమిత్రా, ఇటు చూడు."

శూన్యమైన· గుండెతో ప్రక్కకి తిరిగి సుమిత్రను చూడలేక చీకటి చీరను ముఖంపై లాక్కుంది.

అయిదునిమిషాల తరువాత సుమిత్ర కళ్ళు తెరిచింది. ఈ అయిదునిమిషాలలో అపూర్వమైన అనుభవాన్ని పొందింది. ఈ అనుభవంయొక్క వేడికి ఆమెలో ఏదోమార్పు; అనిత్యమైన దేహం తగలబడిపోతోంది. ఆమె మనస్సు చుట్టూ చీకటి వెలుగులు బండిచక్రపు ఆకుల్లా గిరగిర తిరిగినాయి. ఏదో సత్యం వాడిగా వేడిగా కత్తిలా ఆమె మనస్సును ముక్కలు ముక్కలుగా కోసి తిరిగి అతికించింది. ఆమె జీవితంలోంచి బాబు ఒక నీడలా నడచివెళ్లాడు. ఈ అనుభవంతో బరువెక్కిపోయింది ఆమె మనస్సు. సుమిత్ర మనస్సు దేవాలయపు ద్వారాలు దాటి, దేవునిదగ్గరకు పరుగెత్తింది.

"ఎందుకు ప్రభూ నాకీ శిక్ష."

దేవుడు మాట్లాడలేదు. ఆయన ముందున్న దీపాల వెలుగుతో ఆమె మనస్సు కలిసిపోయింది. అగరువత్తుల పరిమళం ఆమె మనస్సు చుట్టూ అలుముకుంది.

''నన్ను క్షమించు. ఈ శిక్షను నేను భరించలేను," అంది ఆమె మనస్సు.

ఆయన వినిపించుకున్నాడో లేదో?

ఆయనకు మంచేమిటి, చెడేమిటి. రెండింటిని సమంగా చూసి మంచికి చేయి అందించటం, చెడుని చూసి జాలి పడటం ఆయన లక్ష్యం.

సుమిత్ర దేవుని విగ్రహంలో తన జవాబు వెదుక్కుంది. అక్కడేముంది? అంతా మాయ తప్ప!

సుమిత్ర మనస్సున నిరాశతో, నిస్సహాయురాలై గుడి ఆవరణ అంతా తిరిగింది.

గుడిగంటలు మ్రోగుతున్నాయి.

ఆమె మనస్సుచుట్టూ కాలచక్రం గిర్రున తిరిగింది. ఆమె చుట్టూ మంచు ఆవిరులు క్రమ్ముకున్నాయి. ఎన్నో బంధాలు కలుసుకుని విడిపోతున్నాయి. శాశ్వితాలూ, అశాశ్వితాలుగా మారిపోతున్నాయి. అనంతమైన కాలపుటిసుకపై తన చరిత్ర పాదచిహ్నాలు చూసుకుంటూ వెళుతున్నది.

ఆమె మనస్సు ఒక మహాలయ స్థితిని పొందింది.

"భగవాన్!"

ఆమె ఆత్మ ఆర్ద్రితతో పిలిచింది.

భగవంతుడు నవ్వుతున్నాడు.

సుమిత్ర మనస్సు విలవిల్లాడింది. ఆ విలవిల్లాడుతున్న మనస్సుకు చల్లని గాలి తగిలింది.

నరూప మస్యేహ తథోప లభ్యతే
నాంతోన చాదిర్న చ సంప్రతిష్ఠా
అశ్వత్థ మేనం సువిరూఢ మూల
మసంగ శస్త్రేణ దృఢేన ఛిత్వా,

సుమిత్ర మనస్సు వేదనతో చూసింది. చివరకు మండుతున్న ఎండలో నడవలేక నడిచి, ఏదో నీడ కనిపిస్తే పరిగెత్తినట్లు పరుగెత్తింది. ఈ శ్లోకం దగ్గరకు.

ఆచార్యులవారు శ్రావ్యకంఠంతో చదువుతున్నారు.

అదే 'అసంగ శస్త్రేణ దృఢేన ఛిత్వా' గింగురుమంది. సుమిత్ర మనస్సు అక్కడే కాపురం ఏర్పరుచుకుని స్థిర పడింది.

ఎందుకీ మమత? శాశ్వితం కాని దేహంపైన జీవితం ఏమీలేదు. అంతా మాయ. దీనికోసరం ఎందుకీ వ్యథ? ఇంత దుఃఖం, ఇన్ని కన్నీళ్ళు.

కాలం వేసిన అసంపూర్ణ చిత్రం వాడు. ఇక అది అంతే! దాన్నెవరూ వేయరు; వేయలేరు అని తెలిసి బాధెందుకు?

"సుమిత్రా!" కృష్ణమూర్తి ఆదుర్దాగా పిలుస్తున్నాడు.

సుమిత్ర కళ్ళు తెరచి జాలిగా భర్తను చూసింది. బాధగా నవ్వింది.

"పదండి పోదాం," అంది బల హీనంగా.

ఆఫీసులో భగవంతుడు తృప్తిగా నిట్టూర్చాడు. ఫైలు మూసేసి బీరువాలో పెట్టి వెళ్ళిపోయాడు.